ముగిసిన నగర సంకీర్తన



మండవల్లి: ధనుర్మాసం ప్రారంభం నుంచి నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమం శనివారం భోగి పండుగతో ముగిసింది. సాయిబాబా మందిరం నుంచి రోజుకు ఒక వీధిలో సాయిబాబా ప్రతిమతో భక్తిగీతాలు ఆలపిస్తూ ఇంటింటికీ భక్తులు వెళ్లి నగర సంకీర్తన నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, బందారు వెంకయ్య, యిన్నా వెంకటేశ్వరరావు, పయ్యావుల సత్యనారాయణ పాల్గొన్నారు.



గ్రామగ్రామానా భోగి సంబరాలు

కైకలూరు: సంక్రాంతిలో భాగంగా భోగి పండుగను గ్రామగ్రామానా ప్రజలు శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇంటి ముంగిట గొబ్బెమ్మలు, రంగ వల్లీలు ఎంతో ఆకట్టుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి సొంతూరికి పెద్ద ఎత్తున ప్రజలు చేరుకున్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలసి భోగి మంటను ప్రారంభించారు. అనంతరం ఆటపాక గ్రామంలో భోగి మంటను ప్రారంభించి, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు తమ్మిశెట్టి లక్ష్మి, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఆటపాక ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, గ్రామపెద్ద తలారి జాన్, కన్నా సాంబశివరావు పాల్గొన్నారు.

చిగురుకోటలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని చిగురుకోటలో సంక్రాంతి సంబరాలు ప్రజల ఆనందోత్సాహాల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత ముదిరాజు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, నాయకులు రామిశెట్టి ప్రసాద్, తుమ్మ వెంకటకృష్ణ, రామశాస్త్రి, నాగార్జున, సత్యనారాయణ, పరసా శ్రీనివాస్, పేరం ధర్మరాజు పాల్గొన్నారు.



కైకలూరు భోగి వేడుకల్లో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే డీఎన్నార్



తోట్లవల్లూరు వాసవీ ఆలయం వద్ద భోగి మంట వేస్తున్న గ్రామస్తులు



కైకలూరులో భోగి మంటలు వేసిన ప్రజలు

భోగి మంటల భగభగలు

పామర్రు: అన్ని గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే భోగి మంటలను నిర్వహించారు. ఇళ్లల్లో ఉన్న పాత సామగ్రిని భోగి మంటల్లో వేశారు. బొమ్మల కొలువులను గృహాల్లో ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం చిన్నారులకు భోగిపండ్లను పోసి మహిళలకు తాంబూలాలను అందజేశారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: మండలంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామునే భోగి మంటలు వేయటంతో పాటు సాయంత్రం చిన్నారులకు సంప్రదాయబద్ధంగా భోగి పండ్లను పోశారు. తోట్లవల్లూరు ఒకటో వార్డులో నెహ్రూ యువకేంద్రం(విజయవాడ) ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు వార్డు సభ్యురాలు చింతలపూడి రాజేశ్వరి బహుమతులను అందజేశారు. చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు వందవాసు అచ్చిమాంబ, సభ్యులు పాల్గొన్నారు.









వైభవంగా కల్యాణోత్సవాలు



గోదా కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



జమీదగ్గుమిల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

గుడ్లవల్లేరు: భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీనివాస గోదాదేవి కల్యాణోత్సవాలు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) మేనేజింగ్ డైరెక్టర్, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు అంగరంగ వైభవంగా శనివారం రాత్రి చేపట్టారు. ఈ సందర్భంగా వేద పండితులు గోదాదేవి కల్యాణ విశిష్టతను భక్తులకు విశదీకరించారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మెయిల్ చైర్మన్ పామిరెడ్డి పిచ్చిరెడ్డి, రమా దంపతులు, పి.వి.సుబ్బారెడ్డి, సుమలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కైకలూరు: మీసాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం శ్రీ శ్యామలాంబ కల్యాణ మండపం వద్ద శనివారం కనులపండువగా జరిగింది. ఆలయ ఈవో వీఎస్‌కే.శేఖర్ ఆధ్వర్యంలో దేవస్థాన చైర్మన్ బొప్పన శివకుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు లోయ రంగారావు, ములగపాటి అయ్యప్పరాజు, కడాలి ఝాన్సీరాణి, ముదునూరి సరోజ, పాలవరపు వెంకట పద్మావతి, బొండాడ కుమారి పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సతీమణి వీరాకుమారి, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, జంపన రామరాజు, ప్రముఖులు వేంపాటి విష్ణురావు, న్యాయవాదులు గొర్తి ప్రభాకర దీక్షితులు, గురజాడ ఉదయ శంకర్ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి అన్న ప్రసాద వితరణ చేశారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని వడాలి శ్రీసుభద్ర బలరామసహిత శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో గోదా రంగనాయకుల కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మత్రివాడ సుబ్బలక్ష్మి, ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పామర్రు: మండల పరిధిలోని అన్ని వైష్ణవాలయాల్లో గోదాదేవి రంగనాథ స్వామివార్ల శాంతి కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



గుడ్లవల్లేరు: సంక్రాంతిని పురస్కరించుకుని శ్రీ షిరిడీ సాయి మందిర మహిళా నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలను ఎంపిక చేసి ప్రోత్సాహ బహుమతులను డీటీ బి.కనకదుర్గ చేతుల మీదుగా అందజేశారు. ఆ మందిర అభివృద్ధి చైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్ ఆర్థిక సాయంతో గృహోపకరణాలను బహుమతులుగా అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వడ్లమూడి శైలజ, బొబ్బా ఝాన్సీలక్ష్మి, వడ్లమూడి పద్మజ, పడమటి సుజాత, వడ్లమూడి సీతారావమ్మ, తూము ప్రమీలారాణి, చాపరాల విజయలక్ష్మి, క్లోపల్లి సుధారాణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

మండవల్లి: హిందూ ధర్మ సమితి ఆధ్వర్యంలో మండవల్లిలో ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. తొలుతగా భారత మాత పూజా కార్యక్రమం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇస్కాన్‌కు చెందిన పూజ్య శ్రీరామ గోవింద మహరాజ్ స్వామి ప్రవచనాలను భక్తులకు అందజేశారు. తహసీల్దార్ ఎ.జనార్దనరావు మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్ఐ టి.రామకృష్ణ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న సంప్రదాయాలను హిందూ ధర్మసమితి గ్రామస్తులకు గుర్తు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి భగవద్గీతను అందజేశారు.

ఆటల పోటీల ప్రారంభం



తోట్లవల్లూరు: సంక్రాంతి పోటీలు నిర్వహించటం అభినందనీయమని పమిడిముక్కల సీఐ ఎం.కిషోర్ బాబు అన్నారు. మండలంలోని పెనమకూరులో భారత యువజన సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సంక్రాంతి ఆటల పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. యువత కోడిపందేలు, జూదానికి దూరంగా ఉంటూ ఆటలపై దృష్టి సారించాలని సూచించారు. మాజీ సర్పంచ్ మరీదు నాగేశ్వరరావు, ఎంపీటీసీ మరీదు మధుబాబు, భారత యువజన సంఘం అధ్యక్షుడు మరీదు యోహాను, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా పోటీలు

పామర్రు/మండవల్లి/కైకలూరు: పామర్రు, కైకలూరు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో శనివారం కోడిపందేలు నిర్వహించారు. ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమీప జిల్లాల నుంచి సైతం పెద్ద ఎత్తున కోడి పందేలను తిలకించడానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.











